ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.8, కనిష్ఠం 24.7




పునాదుల్లోనే.. ఇందిరమ్మ!



● ఇచ్చోడ మండలం నవేగాం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు

- జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ పథకం కింద 2,148 ఇళ్ల మంజూరు
- నత్తనడకన సాగుతున్న మోడల్ హౌజ్ నిర్మాణ పనులు
- ఇళ్ల నిర్మాణాలకు ఆసక్తి చూపని లబ్ధిదారులు
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- అవగాహన కల్పించక పోవడంతో నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



ఆదిలాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిర్మ పథకం జిల్లాలో ఓ అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్లుగా కనిపిస్తోంది. ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించి రెండు మాసాలు గడిచిపోతున్నా.. ఇంకా పునాది దశను దాటడం లేదు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం మాదిరిగానే ఇందిరమ్మ ఇళ్ల పథకం మారుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని 17 మండలాల పరిధిలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. ఫేజ్-1 కింద 17 పైలెట్ విలేజ్‌లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను చేపడుతున్నారు. జిల్లాకు ప్రభుత్వం 2,148 ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో కేవలం 729 ఇళ్లకు మాత్రమే ఇప్పటి వరకు మార్కింగ్ చేశారు. ప్రస్తుతం 13 ఇళ్లు బేసిమిట్ లెవల్‌లో కనిపిస్తున్నాయి. మిగితా ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన దాఖలాలు లేవు. అలాగే మండల కేంద్రాలలలో మొత్తం 17 ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణాలను చేపట్టారు. ఇందులో ఇప్పటి వరకు 5 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తి దశకు చేరుకున్నాయి. మరో 5 ఇళ్లు బేస్మిట్ దశలో కనిపిస్తున్నాయి. మిగితా 4 ఇళ్లు రూఫులెవల్, మరో రెండు ఇళ్ల పునాదులు తవ్వి వదిలేశారు. మిగిలినా మరో ఇంటి నిర్మాణ పనులను మొదలు పెట్టనే లేదు. దీన్ని బట్టి చూస్తుంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతూనే ఉంది. అతేకాకుండా జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పనులు నత్తనడకన సాగడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం

: బసవేశ్వర్, గృహ నిర్మాణ శాఖ అధికారి, ఆదిలాబాద్

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నాం. జిల్లాలో 2148 ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇందులో 13 మాత్రమే బేస్మిట్ లెవల్‌లో కనిపిస్తున్నాయి. మిగితా ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉంది. ఆర్థికపరమైన ఇబ్బందులతోనే లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. పనులను వేగవంతం చేయాలని సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించడం జరిగింది.

పడుతూ.. లేస్తున్న పనులు

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా చేపట్టేందుకు ప్రభు త్వం మోడల్ హౌజ్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ప్రతీ మండల కేంద్రంలో మోడల్ హౌజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు మోడల్ హౌజ్ నిర్మాణ పనులే ముందుకు సాగినట్లు కనిపించడం లేదు. పడుతూ లేస్తున్న పనులతో మోడల్‌హౌజ్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. 17 మోడల్‌హౌజ్‌లకు గాను ఇప్పటి వరకు 5 ఇళ్ల నిర్మాణాలే పూర్తయినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. మరో 12 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలో కనిపిస్తున్నాయి. మండల కేంద్రంలో మోడల్ హౌజ్ నిర్మాణాన్ని పూర్తి చేసి దాని మాదిరిగానే అన్ని గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కానీ మోడల్‌హౌజ్‌లు పూర్తికావడానికే అధికారులు అష్టకష్టాలు పడాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల నార్నూర్ మండల కేంద్రంలో

(తరువాయి 6వ పేజీలో...)



తలమడుగులో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్



నార్నూర్‌లో నిర్మాణదశలోనే కూలిపోతున్న ఇందిరమ్మ మోడల్‌హౌజ్

నూతన డీఎం బాధ్యతల స్వీకరణ



జీసీసీ డీఎంగా బాధ్యలు స్వీకరించిన ప్రసాద్

ఉట్నూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని ఉట్నూర్ గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్‌గా వీఎల్ఎన్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎల్‌కే రామానందం హైదరాబాదులోని ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తుల కొనుగోలు ద్వారా గిరిజనులకు ప్రత్యామ్నాయ ఆదాయం కల్పించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

తాంసి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వాతావరణంలో మార్పులు సంభవించడం వలన ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కోసం చేపట్టిన పారిశుధ్యం పనులను వేగవంతం చేయాలని జిల్లా ప్రణాళిక అధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలోని పోన్నారి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ మురికినీరు నిలువ ఉందో ఆరా తీశారు. మురికికాలువల పరిశుభ్రతపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దోమల తీవ్రత ఉందా? అని ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. వ్యాధులు ప్రబలితే ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా కలుషిత నీరు తాగకుండా ఉండాలని అన్నారు. ప్రతీ వారం తాగునీటి పథకాల్లో క్లోరినేషన్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● మండల ప్రత్యేక అధికారి మనోహర్

● ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై బహిరంగ విచారణ

బేల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్ ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయ, పంచాయతీ అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులపై బహిరంగ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా ఫిర్యాదుల విభాగానికి వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో వ్యవసాయ, పౌర సరఫరాల, తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్, పలు శాఖల అధికారులతో వచ్చిన దరఖాస్తులపై లబ్ధిదారులతో బహిరంగ విచారణ చేపట్టామన్నారు. గతంలో 25 దరఖాస్తులు వస్తే వాటిని కూడా పరిష్కారం చేశామన్నారు. ఈ రోజు 94 దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులతో లబ్ధిదారుల సమస్యలను పరిష్కారం చేపడుతున్నామని, పరిష్కారం కాని దరఖాస్తుల విషయంలో పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. ఇందులో తహసీల్దార్ రఘునాథ్ రావు, ఎంపీడీవో మహేందర్ కుమార్, ఎంపీవో మహేష్‌కుమార్, ఏవో సాయితేజరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోథ్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): చట్టాలపైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని బోథ్ కోర్టు ఏపీజీ పి.శంకర్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పొట్నాపూర్ గ్రామంలో చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే తప్పులు చేయకుండా ఉంటారన్నారు. వాహనాలు నడిపేవారు విధిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ఇందులో మాజీ సర్పంచ్ తుడసం గోపాల్, మాజీ ఉప సర్పంచ్ కైలాస్ పటేల్, కాంతరావు, పూజారి గంగారాం, పెసా కోఆర్డినేటర్ శ్రీరామ్, జైతూ, దుర్గా రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు స్థల కేటాయింపుపై లక్కీడ్రా

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలోని వీధి వ్యాపారులకు స్థానిక గణేష్ థియేటర్ ప్రాంతంలో తాత్కాలికంగా స్థలాల కేటాయింపు కోసం శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్‌లో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా లక్కీ లాటరీ తీసి వీధి వ్యాపారులకు స్థలాలను కేటాయించారు. సీఐలు సునీల్ కుమార్, ప్రణయ్, కమిషనర్ రాజు పాల్గొన్నారు.

రుణమాఫీలో స్పష్టత లేదు : బొర్రన్న

ఇచ్చోడ, ఏప్రిల్, 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీలో స్పష్టత లేకపోవడంతో జిల్లాలో పంట రుణమాఫీ కానటువంటి పరిస్థితి ఏర్పడిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. రైతులందరికి రైత రుణమాఫీ పాటు రైతు భరోసా నిధులను అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇచ్చోడలో రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట పెట్టుబడి ఆర్థిక సహాయం కింది ఒక్కో ఎకరాకి రూ.12 వేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణామాఫీ, రైతు భరోసా అందించడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1.63, 359 మంది రైతులున్నారన్నారు. ఇంకా 62, 978 మందికి రైతు భరోసా జమకాలేని పరిస్థితి ఎదురైందని, వెంటనే మిగితా రైతులందరికీ రుణామాఫీ, రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు ఊశన్న, మల్లేష్, రాంరెడ్డి, బిక్కులాల్, భాస్కర్, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

'రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి'

సోనాల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతల్‌బోరి గ్రామస్థులు తమ గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని శుక్రవారం తహసీల్దార్ మల్లేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామంలో నెట్‌వర్క్ సమస్యలు ఉండడంతో ఇది వరకు రేషన్ సోనాలలో పొందామని, ఇప్పుడు గ్రామంలో పూర్తిగా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది అని, తిరిగి గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేసి దూరభారం తగ్గించాలని పేర్కొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇందులో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'ఆపరేటర్లకు డబ్బులు జమ చేయాలి'

జైనథ్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సామాజిక ఆర్థిక కులగణన సర్వేలో పాల్గొని డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు డబ్బులు జమ చేయాలని మండలంలోని ఆపరేటర్లు కోరారు. శుక్రవారం ఎంపీడీవోను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో ఎస్సీ ఆపరేటర్లు లక్ష్మణ్, ఇతరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

భీంపూర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): కార్డుదారులు అంత సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ తాటిపెల్లి రాజు కోరారు. భీంపూర్ మండలం కామాట్‌వాడలో ఆయన శుక్రవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌర సరఫరా శాఖల ద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యం అందిస్తున్నామని సూచించారు.

'సీఎం చొరవతోనే విమానాశ్రయం'

ఉట్నూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కలగా మిగిలిన జిల్లా ప్రజల విమానాశ్రయం కల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో సాకారం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుగుణ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నిజాం కాలంలోనే యుద్ధ విమానాలు దిగడానికి విమానాశ్రయం ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. 2009లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి కేంద్రమంత్రి జైరామ్ రమేష్ చొరవతో ఆదిలాబాద్ విమానాశ్రయం ఆశలు చిగురించాయని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందులో మాజీ సర్పంచ్ జాదవ్ సునీల్, సోమరే నాగోరావు, బీర్ షావ్, రాజక్క, సుమిత్ర, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై ముస్లింల నిరసన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లును ఖండిస్తూ ఆదిలాబాద్‌లోని పలు మసీదుల వద్ద శుక్రవారం నమాజ్ అనంతరం ఎస్ఐవో ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు. వక్ఫ్ బిల్లు గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని, ఈ బిల్లు ద్వారా కేవలం మెనార్టీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

రేపు సీతారాముల కల్యాణం

ఉట్నూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ పట్టణంలోని రామాలయం ప్రాంగణంలో ఆదివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు పాత రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిసి కమిటీ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందులో డాక్టర్ సాడిగే రాజగోపాల్, చింతల భీమన్న, షికారి శ్రీనివాస్, రాముని నాగన్న, తిరుపతి, తదితరులున్నారు.

శోభాయాత్రను జయప్రదం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం రామ నవమి సందర్భంగా భారీ శోభాయాత్ర చేపడుతున్నట్లు శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేందర్ తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని ప్రెస్‌క్లబ్‌లో ఉత్సవ సమితి సభ్యులతో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. ఈనెల 6న సాయంత్రం గోపాల కృష్ణ మఠం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శోభాయాత్రకు హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జొన్న కొనుగోళ్లను ప్రారంభించాలి

బోథ్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రైతులు రబీలో పండించిన జొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆత్మ మాజీ ఛైర్మన్ మల్లెపూల సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ సూరజ్ రావుకు వినతిపత్రం ఇచ్చారు. రైతులు పండించిన పంట గిట్టుబాటు ధర రావాలంటే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు భీమ బుచ్చన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మడావి మారుతి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మడాది భీమ్రావు, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, తదితరులు ఉన్నారు.

సాయినగర్‌లో నీటి సరఫరాపై ఆరా

తాంసి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సాయినగర్‌లో బిందెడు నీళ్ల కోసం మహిళల పోట్లాట అనే విషయమై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఆ కాలనీలో తాగునీటి సమస్య ఏ విధంగా ఉందో పరిశీలించారు. వీధిలోని ఇళ్లల్లో తిరిగి తాగునీరు వస్తుందా? లేదా? అడిగి తెలుసుకున్నారు. తమకు బిందెడు నీళ్లు కూడా రావడం లేదని, నిత్యం నీళ్ల కోసం గొడవ పడాల్సి వస్తుందని మహిళలు పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతోనే నీటి కొరత ఏర్పడుతోందని, మిషన్ భగీరథ నీరు సైతం సరఫరా కావడం లేదని వాపోయారు. అధికారుల పనితీరు బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్షం రోజుల నుంచి తాగునీటి కోసం తండ్లాడుతుంటే తమను ఎవరూ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. 'ఆంధ్రజ్యోతి' కథనానికి ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

'ఇందిరమ్మ' పనుల వేగాన్ని పెంచాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షిషా ● ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భ జలాల రీచార్జ్ కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం ● పాల్గొన్న ఐటీడీఏ పీవో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పాల్గొన్న అధికారులు, బ్యాంకు సిబ్బంది

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భజలాల రీచార్జ్ కార్యచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తాతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టులో ఉన్న పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. బేస్‌మెంట్ పూర్తి చేసుకుంటే ఇళ్లకు తక్షణమే డబ్బు చెల్లింపులు జరుగుతాయని ఈ దిశగా అధికారులు వేగం పెంచాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం బేస్‌మెంట్ ఏరియా 400 స్క్వైర్‌ఫిట్ కంటే ఎక్కువ, తక్కువ గాని ఉండకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా సిమెంట్ ఇటుకలతోనే గోడలు నిర్మించుకోవాలని లోకల్ ఇటుకలు వాడకూడదని పేర్కొన్నారు. నిరుపేద లబ్ధిదారులు బేస్‌మెంట్ నిర్మించుకునేందుకు ఎస్‌హెచ్‌జీ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అందుకు డీఆర్‌డీవో చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామాలల్లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు 20 నుంచి 30 బేస్‌మెంట్లు నిర్మించాలని, ఏఈలు ఫొటో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ప్రారంభంకాని చోట త్వరగా ప్రారంభించాలని, మేస్త్రీలను ఒక్కొక్క మండలం నుంచి కొంత మందిని తీసుకుని వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. మోడల్ విలేజ్ నిర్మాణ పనులు జూన్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● 14 వరకు 'యువ వికాసం' దరఖాస్తుల గడువు పొడగింపు

ఆదిలాబాద్ అర్బన్: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకంను ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్పొరేషన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజార్షిషా, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ దరఖాస్తు చేసేందుకు రేషన్‌కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరిపోతుందని తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈనెల 14 వరకు దరఖాస్తు గడువును పొడగించడం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయంలో ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఈడీ ఎస్సీకార్పొరేషన్ మనోహర్, సీఈవో, డీపీవో, బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది శూన్యం'

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ వాడను సందర్శించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాలనలో గ్రామాలు అంధకారంలో నెట్టివేయబడ్డాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేపట్టేందుకు ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు ఎండీ జహర్, నాయకులు ఎండీ మసుద్, మాజీ సర్పంచ్ కోరెంగ సుంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సీసీఐ పునరుద్ధరణ కోసం పోరాటాలకు సిద్ధం

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న



నిమ్మరసం ఇచ్చి రిలే దీక్షలను విరమింప చేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎన్ని పోరాటాలు చేసేందుకైనా సిద్ధమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహర దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న సభ్యులకు నిమ్మరసం అందించి విరమింప చేశారు. అనంతరంమాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ సీసీఐ పునః ప్రారంభానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సార్లు కేంద్ర మంత్రులను కలిశామని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేనప్పటికీ అన్ని విధాల తమవంతు సహకారం అందిస్తామని, మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించిన విష యాన్ని గుర్తు చేశారు. వందేళ్లకు సరిపడ ముడిసరుకు కలిగిన ఫ్యాక్టరీ ప్రారంభమైతే జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఇందులో కన్వీనర్ దర్శనాల మల్లేష్, సీసీఐ కమిటీ సభ్యులు విజ్జగిరి నారాయణ, టింగని పోశెట్టి, గుడిపెల్లి నగేష్, తదితరులున్నారు.

ఆదిలాబాద్ అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పాటు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బేల మండలం బాది గ్రామానికి చెందిన సిడాం నందు, పలువురు జోగు రామన్న సమక్షంలో పార్టీలో చేరారు.

ప్రహరీ పూర్తికాగానే వసతుల కల్పన

● నిర్మల్ డిపో మేనేజర్

బోథ్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బోథ్ బస్టాండ్ ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రయాణికుల అవసరాలు తీర్చే విధంగా వసతులను కల్పించడం జరుగుతుందని నిర్మల్ డిపో మేనేజర్ పండరి పేర్కొన్నారు . శుక్రవారం బస్టాండ్‌లోని ప్రహరీ లోపల ఉన్న పలు షాపులను స్థానిక ఎస్సై ప్రవీణ్‌తో కలిసి పరిశీలించారు. ప్రహరీ నిర్మిస్తున్నందున ఆర్టీసీ స్థలంలో ఉన్న పలు దుకాణాలను తొలగించాలని షాపుల యజమానులకు సూచించారు. దుకాణాలు తొలగించే విధంగా సహకారం అందించాలని స్థానిక ఎస్సైకి విన్నవించడం జరిగింది. ప్రహరీ పూర్తి అయిన తర్వాత ప్రయాణికుల కోసం బస్టాండులో ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని గుర్తించి షెడ్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఇందులో ఆర్టీసీ డివిజన్ ఇంజనీర్ ఆంజనేయులు, ఏఈ అజయ్, సీఐ రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఏఆర్ రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది సుదర్శన్, టీపీ రమణ, విజిలెన్స్ అధికారి విజయ్ తదితరులు ఉన్నారు.

టవర్ నిర్మాణం వద్దు : కాలనీ వాసులు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): టవర్ నిర్మాణం వల్ల అనేక అనార్థలున్నాయని, దాన్ని తమ కాలనీలో ఏర్పాటు చేయొద్దని పట్టణంలోని జుబ్లీహిల్స్ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. టవర్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ టవర్ ప్రతినిధులు, కాలనీవాసులతో శుక్రవారం హియరింగ్ ఏర్పాటు చేయగా.. ఎవరూ రాలేదని కాలనీ వాసులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. టవర్ నిర్మాణాన్ని రద్దు చేయాలని కోరారు. రెసిడెన్షియల్ ఏరియాల్లో సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దన్న నిబంధనలున్నా.. పట్టించుకోవడం లేదన్నారు. గతంలో అధికారులకు కలిసినా ఎలాంటి ఫలితం లేదన్నారు.

ముస్లిం సమాజాన్ని చీల్చడమే లక్ష్యం : ఆడె

బోథ్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సంస్కరణ పేరిట ముస్లిం సమాజాన్ని రెండుగా చీల్చేందుకు వక్ఫ్ సవరణ బిల్లు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద 10 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పి.చంటి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాజు యాదవ్, షేక్ నాజర్, అహ్మద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రార్, షేక్ షాకీర్, చెట్ల ఉమేష్, మహేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బి.పోతారెడ్డి, మసీదు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం స్థానిక జడ్పీ క్వార్టర్స్ ఏరియా వద్ద పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేయగా.. 9 మంది పేకాట ఆడుతూ పట్టు పడ్డారని తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.39,600 నగదు, పేకాట ముక్కలు, 7 ద్విచక్ర వాహనాలు, 9 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు కేసు నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్‌తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

'బాల్య వివాహ ముక్త్'పై అవగాహన

నేరడిగొండ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహ ముక్త్ భారత్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్‌కి కాల్ చేయాలని, ఫోన్ చేసిన వారి నెంబరు చాలా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. హెచ్ఎ అశోక్, అంగన్‌వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్‌లను బిగిస్తే చర్యలు

● ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్‌లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. వాహనాలకు కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్‌లు కాకుండా వాటిని తొలగించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్‌లను అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువత కొందరు విద్యార్థులు శబ్దం వచ్చేలా సైలెన్సర్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది, ఇక నుంచి వాటిపై పూర్తి కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు, ఎంవీ యాక్ట్ కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి కంపెనీ నుంచి ఉన్నటువంటి సైలెన్సర్‌ని అమర్చిన తర్వాతనే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, తల్లిదండ్రులు, యువత వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సౌండ్ పొల్యూషన్ అరికట్టాలని తెలిపారు. ఇతర సైలెన్సర్‌లను ఏర్పాటు చేసి రోడ్లపై తిరగడానికి అనుమతి లేదని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో మాడిఫైడ్ సైలెన్సర్‌లను అమర్చిన 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్‌లను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు.



సీజ్ చేసిన సైలెన్సర్‌లను చూపుతున్న డీఎస్పీ జీవన్ రెడ్డి, పోలీస్‌లు

తాంసి: మండల కేంద్రంలో శుక్రవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని పోలీసులు ముమ్మరంగా చేపట్టారు. కొంతమంది వాహనాలు నడుపుతూ దొడ్డి దారిన పారిపోయేలా చూసినప్పటికీ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● బీజేపీ నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల

నేరడిగొండ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): గురు, శుక్రవారం మండలంలో కురిసిన అకాల వర్షాలతో జోన్న, మొక్క జొన్న, నువ్వు, పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నష్టపోయిన రైతులను వేంటనే ప్రభుత్వం ఎకరానికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందించి, అట్టి రైతులకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఫసల్ బీమా పథకాన్ని వర్తింప చేసి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె శంకర్, గట్టు నారాయణ, అడెపు నరేందర్, బంటు ప్రవీణ్, రాజేందర్ రెడ్డి, ఎరు రాజేశ్వర్, పరుశురాం జాదవ్, మహేందర్ రెడ్డి, ధృవ రాజు, రంజిత్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సోనాల బురదమయంగా మారిన రోడ్డు

● బోథ్‌లో మొక్కజొన్న, జొన్న పంటకు నష్టం

బోథ్: మండలంలో గురువారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం దాదాపు గంట పాటు కురవడంతో మండలంలోని పలు గ్రామాల్లో జొన్న, మొక్కజొన్న పంటలకు నష్టం సంభవించింది. ఈదురు గాలుల తాకిడికి జొన్న, మొక్కజొన్న పంట నేలపై పడడంతో రైతులు నష్టపోయారు. మండలంలోని కనుగుట్ట, బోథ్ బి, మరల పల్లి గ్రామాల సమీపంలోని పంట చేలలో ఆయా పంటలు నేలపై పడిపోయాయి. అంతేగాక తీవ్రమైన గాలుల వల్ల విద్యుత్తు తీగలు తెగిపడటంతో కౌటా (బి), బోథ్, కనుగుట్ట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి 12 గంటల వరకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

● సోనాలలో చినుకుపడితే బురదమయం

సోనాల: చినుకు పడితే చాలు మండలంలోని రోడ్లు అన్ని బురదమయంగా మారుతున్నాయి. సోనాల మండల కేంద్రం నుంచి వయా బజార్‌హత్నూర్ నుంచి ఇచ్చోడ మండలానికి వెళ్లే ప్రధాన రహదారి గురువారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు అంతా చిత్తడిగా మారింది. ఈ రోడ్లో ప్రయాణించేందుకు ప్వరజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు. ఆ సమయంలో ప్రయాణం నరక ప్రయాణంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ రోడ్డుపై గ్రామవాసులకు తిప్పలు తప్పడం లేదు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

'మత్తు పదార్థాలను విక్రయించవద్దు'

భీంపూర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో మత్తు పదార్థాలు అమ్మినా.. కొనా.. కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ పోలీస్ అధికారులు ఆశిష్, సంజయ్‌లు అన్నారు. వారు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం భీంపూర్ మండలంలోని నిపానిలో గ్రామస్తులకు వంద డయల్, దేశీదారు, గంజా, మట్కాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, మట్కా, దేశిదారి లాంటి వాటిని దూరంగా ఉండాలన్నారు. బాధితులు వందకు డయల్‌కి చేసి సహాయం పొందవచ్చునన్నారు. మత్తు పదార్థాలు, జూదం విషయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివరాలు రహస్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేమ రాజన్న, షేక్ అఫ్రోజ్, గంగన్న, భూపతిగౌడ్, గఫర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

బాబాపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన

ఉట్నూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని బాబాపూర్‌లో ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు ఉట్నూర్ పోలీసులు మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలు, డ్రగ్స్ వల్ల నష్టాలు ఎక్కువ అని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి అన్నారు. ఫోన్‌లో వస్తున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో గంజాయి పండించాలని ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండలని గంజాయి పండించిన వారికి జైలు శిక్షపడే అవకాశాలుంటాయన్నారు. గంజాయి పండించిన, అమ్మిన నేరమే అవుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తెలిపిన సమస్యలను సానుకూలంగా విన్న అధికారులు పరిష్కారం కోసం జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. ఎస్సై మనోహర్, ఏఎస్సై, 100 డయల్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

పునాదుల్లోనే 'ఇందిరమ్మ'!

(5వ పేజీ తరువాయి...)

నిర్మిస్తున్న మోడల్‌హౌజ్ నిర్మాణ దశలోనే కూలిపోవడం పలు విమర్శలకు దారిస్తుంది.

వెంటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు

ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చినా.. ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. జిల్లా వ్యాప్తంగా 2,148 ఇళ్లను మంజూరు చేసినా.. ఇప్పటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా పూర్తికాలేదు. మొదట లబ్ధిదారులే పునాదులు తవ్వి బేస్మిట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తేనే బిల్లులు చెల్లించే అవకాశం ఉంటుంది. కానీ ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం లేదని తెలుస్తుంది. దీనికి తోడు అధికారుల ప్రోత్సాహం కూడా కరువవుతున్నట్లు కనిపిస్తోంది. బేస్మిట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, బ్రిక్స్ వర్క్‌కు లక్ష, స్లాబ్ లెవల్ రూ.2 లక్షలు, ఫినిషింగ్ వర్క్ పూర్తయిన తర్వాత మరో రూ.లక్షను చెల్లిస్తారు. ఇలా మొత్తం ఇంటి నిర్మాణం పూర్తయితే ప్రభుత్వం రూ.5 లక్షలను చెల్లిస్తుంది. ఇలాంటి పరిస్థితులతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అడ్వాన్సుగా నిధులు చెల్లిస్తేనే ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. పైలెట్ విలేజ్‌ల్లోనే ఆశించిన స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల పనులు ముందుకు సాగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

పత్తాలేని అధికారులు

మండలానికి ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేసినా.. అధికారులు మాత్రం పత్తాలేకుండానే పోవడంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం నత్తనడకన సాగుతోందన్న విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా కనిపిస్తోంది. జిల్లాలోని 17 మండలాల్లో పర్యటించి లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కానీ అధికారులు లబ్ధిదారుల ఇంటి వైపే కన్నెత్తి చూడడం లేదంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ కూడా కొరవడుతోంది. శాఖపరమైన పనుల ఒత్తిళ్లతో అధికారులు కార్యాలయాన్ని దాటి బయటకు వెళ్లడం లేదంటున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 13 ఇళ్లు మాత్రమే బేస్మిట్ లెవల్‌లో కనిపిస్తున్నాయంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తునే ఉంది. అధికారులు ఇందిరమ్మ పథకానికి అంటిముట్టనట్లుగానే వ్యవహరించడంతో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలను చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడి మృతి

ఉట్నూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూసిగూడ ఘాట్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని సుంగాపూర్‌కు చెందిన ఆదివాసీ గిరిజన యువకుడు తొడసం జంగు(28) మృతి చెందినట్లు ఉట్నూర్ పోలీసులు తెలిపారు. ఉట్నూర్ మండలంలోని దుర్గాపూర్‌లో ఉన్న భార్య పుష్పలత, కుమారుడిని చూడడానికి అత్తగారింటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పూసిగూడ ఘాట్‌లో రోడ్డు సరిగ్గా లేక పోవడంతో అదుప తప్పి పడిపోగా తలకు, కండ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తాడ్వాయికి భక్తుల పాదయాత్ర

తలమడుగు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలం సుంకిడీ గ్రామానికి చెందిన శబరిమాత భక్తులు కామారెడ్డి జిల్లా తాడ్వాయి సద్గురు శబరిమాత ఆశ్రమానికి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా శబరిమాత భక్తులు మాట్లాడుతూ శబరిమాత ఆశ్రమంలో సద్గురువు శబరిమల ఆశ్రమంలో మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలో పాలు పంచుకునేందుకు పాదయాత్రగా వెళ్తున్నామన్నారు. దాదాపు గ్రామం నుంచి 60 మంది భక్తులు మూడు రోజులపాటు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.

గురుకులలకు ఎంపికైన విద్యార్థులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ముథోల్ మండలం ఎడ్బిడ్ గ్రామంలోని ఫ్యూచర్ పాఠశాలకు చెందిన 42మంది విద్యార్థులు, బోరిగాం ప్రభుత్వప్రాథమిక పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం వెలువడించిన గురుకుల ప్రవేశపరీక్షల ఫలితల్లో ఎడ్‌బిడ్ గ్రామంలోని ఫ్యూచర్ కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో ఏకంగా 42మంది విద్యార్థులు ఎంపికవడం గర్వించదగ్గ విషయమని ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పేర్కొంటున్నారు. అలాగే బోరిగాం ప్రభుత్వ పాఠశాల నుంచి ఏకంగా 9మంది విద్యార్థులు గురుకులకు ఎంపికకావడంపై ఎంఈవో రమణరెడ్డి, ఉపాధ్యాయులు, పోషకులు విద్యార్థులను అభినందించారు.

ఏకగ్రీవంగా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్ చారి, ఎన్నికల అధికారి ఉమా శంకర్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నరసింహ స్వామి, జనరల్ సెక్రటరీగా సురేష్ చందర్‌గౌడ్, సహా అధ్యక్షుడిగా కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అన్నపూర్ణ, మహమ్మద్ షాహిద్‌అహ్మద్, పుప్పాల కృష్ణ కుమార్, ఠాకూర్ నారాయణ సింగ్, సంయుక్త కార్యదర్శిగా కొప్పుల సంజయ్‌కుమార్, నిర్వాహకకార్యదర్శిగా పోశెట్టి, శంకర్, తోట హిమబిందు, కోశాధికారి ఎం.సతీష్, కార్యనిర్వాహక సభ్యులుగా నారాయణ, నీలగిరి అనంత విశ్వేశ్వరరావు, దొంతుల ఉపేందర్, రామారావు, సంస్కృతిక కార్యదర్శిగా మారుతి ప్రసాద్ ఎన్నికైనట్లు తెలిపారు.

ట్రాక్టర్- ఆటో ఢీ: ఐదుగురికి గాయాలు

భైంసా/భైంసారూరల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): పట్టణ సరిహద్దు ప్రాంతంలో గల హరియాలి పెట్రోల్ పంపు వద్ద శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా నుంచి దేగాం వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను దేగాం వైపు నుంచి భైంసాకు వస్తున్న ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తోపాటు ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. భైంసా మండలం మహాగాం గ్రామానికి చెందిన శివలింగయ్య, ఇలేగాం గ్రామానికి చెందిన ఆకాష్, సాయి, వాలేగాం గ్రామానికి చెందిన గంగాధర్, తానూర్ మండలంలోని ఉమ్రి (కె) గ్రామానికి చెందిన చంద్రకాంత్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఘటనా స్థలి నుంచి 108 అంబులెన్స్‌లో ఇక్కడి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇందులో నలుగురికి స్థానికంగా ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం ఇక్కడి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

నర్సాపూర్ (జి), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భామ్ని గ్రామంలో శుక్రవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆవు మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేతకు వెళ్లిన పశువులు తిరిగి రాకపోవడంతో అనుమానంతో దారి వెంబడి వెతకగా కే.సాయన్న ఆవు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి చనిపోయినట్లు తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని రైతు తెలిపారు.

గిరిజన విద్యార్థులకు ఉచిత వృత్తి విద్యాశిక్షణ

మంచిర్యాల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ ట్రైబల్ సంస్థ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సాయిని ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ బాల సంకుల వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయిని ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా మంచిర్యాల జిల్లాలోని ముల్కల్లలో గల ప్రభ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో వృత్తి విద్యాకోర్సుల్లో ఏడాది కాలంపాటు కంప్యూటర్ ఎడ్యుకేషన్, టైలరింగ్, బ్యూటీషియన్, జీడీఎ, వెల్డింగ్ కోర్సుల్లో 80 శాతం విద్యార్థినిలకు, 20 శాతం విద్యార్థులకు సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

● కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న ఆరోగ్య భారతి జిల్లా సంయోజక్

నిర్మల్‌అర్బన్,ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారంపై అధికారులతో ఆమె జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, రెవెన్యూశాఖ భూసమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతీ ఎకరా భూమి విలువైనదని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తక్షణమే గుర్తించి, రెగ్యులర్ సర్వేలు నిర్వహించాలన్నారు. అక్రమంగా ఆక్రమించి న ప్రాంతాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా సర్వే అధికారులు మ్యాప్‌లను తయారు చేయాలని, అటవీ, రెవెన్యూశాఖలలో ప్రజల భూసమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులతో ముడిపడి ఉన్న భూసమస్యలకు సంబంధించి కోర్టుల ఆదేశాల ప్రకారం అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగినిభాను, ఆర్డీవో రత్నకళ్యాణి, ఆర్ అండ్‌బీ ఈఈ అశో క్‌కుమార్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్లు ఉన్నారు.

నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, అనధికారులు, కుల సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

టెక్నికల్ టీచర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

● డీఈవో రామారావు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అందించే 42 రోజుల వేసవి టెక్నికల్ టీచర్ శిక్షణకు ఈనెల 29లోగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రామారావు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో గుర్తించిన హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, హనుమకొండ కేంద్రాల్లో మే 1 నుంచి జూన్ 11 వరకు శిక్షణ నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తారని పేర్కొన్నారు. 18 నుంచి 45 ఏళ్ల లోపు వయసు గలవారు అర్హులని, టెన్త్, లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు.

'5శాతం తగ్గింపుతో ఆస్తి పన్ను చెల్లించండి'

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణ ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్ను పన్ను మొత్తంపై 5శాతం తగ్గింపుతో చెల్లింపునకు ప్రభుత్వం ఈనెల 30 వరకు అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు

నర్సాపూర్ (జి), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్‌డీవో రత్న కళ్యాణి శుక్రవారం గొల్లమాడ గ్రామంలో చౌకాధరల దుకాణాన్ని తనిఖీ చేశారు. అలాగే గొల్లమాడ గ్రామంలోని సర్వేనెంబర్ 897 భూమిని జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు స్థలం పరిశీలించారు. నివేదికను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సోమ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ వాహిద్‌ఉద్దీన్, గిర్దావర్ సుమలత, నిర్వాహకులు కవిత పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్రకు ఏర్పాట్లు చేపట్టాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న హిందూవాహిని ప్రతినిధులు

● హిందూవాహిని ప్రతినిధులు

భైంసా, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే శోభాయాత్రకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని హిందూవాహిని ప్రతినిధులు భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేంద్రప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంబంధిత విషయంలో శుక్రవారం హిందూవాహిని ప్రతినిదులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని పట్టణ పరిధిలో శోభాయాత్ర కొనసాగే మార్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. మార్గంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు గుంతలమయంకావడం, మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు కారణంగా మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు దెబ్బతిని రాకపోకలు చేపట్టడానికి వీలు లేకుండా ఉందన్నారు. రోడ్డపై గుంతలను పూడ్చివేసి వ్యవస్థను మెరుగుపర్చి శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా చూడాలన్నారు. అంతేకాకుండా శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశుభ్రం చేయాలని సూచించారు.అక్కడక్కడ నెలకొని ఉన్న చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను తొలగించాలని కోరారు. ఇందులో హిందూవాహిని ప్రతినిధులతో బీజేపీ భైంసా పట్టణకమిటీ మాజీ అధ్యక్షులు గాలిరవి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వద్దు : డీపీవో

కుంటాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారిశుధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని డీపీవో శ్రీనివాస్ అన్నారు. అన్నిగ్రామాలలో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ దోమలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. ఆయనవెంట ఎంపీవో రహీం, ఎంపీడీవో లింబాద్రి, పంచాయతీ సెక్రటరీ ఉత్తమ్, తదితరులు ఉన్నారు.

హనుమాన్ విగ్రహ షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రూ.50వేల విరాళం

నర్సాపూర్(జి), ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహ షెడ్డు నిర్మాణం కోసం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రూ.50వేల విరాళం అందించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే అందజేసిన చెక్కును నాయకులు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దత్తురాం, బొల్లి గంగారాం, సంతోష్, నవీన్, రాజేందర్, బర్కుంట లక్ష్మణ్, ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను అభినందించిన గ్రామస్థులు

సారంగాపూర్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వైకుంఠాపూర్‌లో గల ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న 8మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడంతో గ్రామస్థులు శుక్రవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. విద్యార్థులందరికీ స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుండి ఇప్పటివరకు 47మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారన్నారు. మనఊరు - మన బడి పేరును గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు అందరూ కలిసి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు ఉన్నారు.

రాంపూర్ గ్రామంలో కుంకుమార్చన



మంగళహారతులతో మహిళలు

నర్సాపూర్(జి), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ ఉత్సవంలో భాగంగా రామాలయంలో శుక్రవారం సాయంత్రం సామూహికమహా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. విష్ణు సహస్ర నామావళి, లలిత సహస్రపారాయణం జరిపించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, వీడీసీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో విద్యార్థి మృతి



మణికంఠ మృతదేహం

బాసర, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోగల వేద పాఠశాల విద్యార్థి మణికంఠ (17) శుక్రవారం కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై గణేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి తీరంలో నిత్యహారతి పూజ నిర్వహించే స్నానఘట్టం వద్ద శుక్రవారం ఉదయం పనిచేస్తుండగా మణికంఠ విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. విద్యుత్‌షాక్ తగిలి కొట్టుకుంటున్న బాలుడిని చూసి అక్కడున్నవారు వేద పాఠశాల నిర్వాహకులకు సమాచారం అందించారు. బాలుడిని వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యసిబ్బంది పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతిచెందిన బాలుడు వరంగల్ జిల్లాకు చెందినట్లు తెలిపారు. అయితే వేదపాఠశాలలో గత 20రోజుల్లో ఇది రెండో ఘటన. మొదటిది వేద విద్యార్థి అనుమానాస్పదంగా తీవ్రగాయాలపాలై ఆసుపత్రిపాలు కాగా, తాజాగా మరో విద్యార్థి విద్యుత్ షాక్‌తో ప్రాణాలు వదిలాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జొన్న పంట కొనేదెప్పుడు..!?

● ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతుల ఇబ్బందులు ● ఇంటి వద్ద స్థలం లేక బయట ఆరబెడుతున్న రైతులు ● పెరిగిన రబీ పంట సాగు



తలమడుగులో సాగుతున్న జొన్న పంట

తలమడుగు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రబీలో సాగుచేసిన జొన్న పంట చేతికి వచ్చినా ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం పరిస్థితులు అనుకూలించడంతో రైతులు జోరుగా రబీ పంటలు సాగు చేశారు. రబి పంటలో రైతులు ఎక్కువ శాతం జొన్న పంట సాగు చేయడంతో ఈ సంవత్సరం మండలంలో దాదాపు 12వేల ఎకరాల్లో జొన్న పంట సాగు చేయడం జరిగిందని మండల వ్యవసాధికారి తెలిపారు. పంటలు సాగుచేసిన రైతుల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. కాగా వారం రోజుల నుంచి రైతులు చేతికొచ్చిన జొన్న పంటను ఇంటి వద్ద తీసుకువచ్చారు. ఎక్కువ మొత్తంలో జొన్నలు ఉండడంతో ఇంటి వద్ద స్థలాలు లేక రోడ్లపైనే ఇతర ఖాళీ స్థలాల్లో నిలువ ఉంచవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జొన్న పంటకు 3,300 మద్దతు ధర ప్రకటించడంతో ఎక్కువ శాతం రైతులు పంటలపైనే దృష్టి సారించారు. దీనికి తోడు ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడంతో మరింత రైతులు ముందుకు వచ్చారు. కాగా కొంతమంది రైతుల పొలాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో సాగునీరు అందక ఎంతమంది రైతుల పంటలు ఎండి పోయాయి. పంటలకు చేసిన పెట్టుబడి కూడా వెళ్లలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులకు సాగు నీరు పుష్కలంగా ఉండడంతో ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని. ప్రభుత్వ నిబంధనలు సడలించి ఎకరానికి 20 క్వింటాళ్ల కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇటీవల మండలానికి చెందిన కొంత మంది రైతులు జొన్నల కొనుగోలు నిబంధనలు సడలించి ఎకరానికి 20 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను విన్నవించారు. కలెక్టర్ స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులు పండించిన జొన్న పంటలను ఎకరానికి 20 క్వింటాళ్లతో కొనుగోలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.



ఇంటి వద్ద స్థలం లేక పండించిన జొన్న పంటను బయట ఆరబెట్టిన దృశ్యం

రైతులు పండించిన జొన్నలన్నింటినీ ప్రభుత్వం కొనుగోలు చేయాలి



రైతులు పండించిన జొన్నలన్నింటినీ ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ఎకరానికి 20 క్వింటాళ్ల కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పండించిన పంటలను ఇంటి వద్ద నిర్వహిం చేందుకు స్థలంలేక ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లోనే చేపట్టాలి. రైతులకు ఆర్థిక భారం తగ్గుతుంది.

● చింతలపల్లి జై భారత్‌రెడ్డి, రైతు, కజ్జర్ల



కజ్జర్ల రామాలయం సమీపంలో జొన్నలను ఆరబెడుతున్న రైతులు



భైంసా మున్సిపల్ కార్యాలయం

మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై ముందస్తు రాయితీ

భైంసా, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి అయిదు శాతం రాయితీని మున్సిపల్ శాఖ ప్రకటించింది. ఈ నెల 30 లోపు చెల్లించే వారికి ఈ రాయితీ వర్తించనుంది. గత ఆర్థిక సంవత్సరములో ఎలాంటి బకాయిలు లేని వారికి అయిదు శాతం రాయితీ అవకాశం ఉంటుంది.

● ఐదు శాతం రాయితీ

ఆస్తి పన్ను క్రమం తప్పకుండా చెల్లించే వారికి అయిదు శాతం రాయితీ ఎంతో ఊరటనిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. దీనికి సంబంధించిన ఆస్తిపన్ను మదింపు డిమాండ్ ఇంటి నెంబర్‌పై వెబ్ సైట్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంటే మార్చి 2006 వరకు పన్ను మొత్తం చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

● మూడు మున్సిపాలిటీ పన్నుల డిమాండ్ వివరాలు

జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్‌లలో మున్సిపల్ కేంద్రాలున్నాయి. మూడు మున్సిపాలిటీలకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరం పన్నుల డిమాండ్ వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ మున్సిపల్ పరిధిలో ఇండ్ల సంఖ్య 24,590 ఉండగా పన్నుల డిమాండ్ రూ.10.77 కోట్లుగా ఉంది. ఇక భైంసా మున్సిపల్ పరిధిలో 12,585 ఇండ్లు ఉండగా ఇక్కడ పన్నుల డిమాండ్ రూ.5.17 కోట్లు, ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో 7,163 ఇండ్లు ఉండగా పన్నుల డిమాండ్ రూ.1.93 కోట్లుగా ఉంది.

● రాయితీని సద్వినియోగం చేసుకోవాలి
రాజేష్ కుమార్ , మున్సిపల్ కమిషనర్, భైంసా

పట్టణవాసులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ఆస్తి పన్నుపై కల్పించిన ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి. గత ఆర్థిక సంవత్సరం ఎలాంటి ఆస్తి పన్ను బకాయిలు లేని వారందరూ రాయితీ పథకానికి అర్హులు. ఈ నెలఖారు వరకు రాయితీతో ముందస్తు ఆస్తి పన్ను చెల్లించుకోవాలి.

అడుగంటుతున్న భూగర్భ జలాలు

● సారంగాపూర్‌లో వెలవెలబోతున్న కుంటలు, చెరువులు ● ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్న అధికారులు

ఆంధ్రజ్యోతి పరిశీలన



తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న అడెల్లి తండా



చెరువులో తగ్గిన నీటి మట్టం



మరమ్మతులకు నోచుకోని చేతి పంపు

సారంగాపూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదన్న అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతుంది. మండల కేంద్రంతో పాటు బీరవెల్లి, జామ్ గ్రామాలతో పాటు తండాల సమీపంలో ఉన్నటువంటి చెరువులు, కుంటలలో భూగర్భ జలాలు అడగంటడం, వాగులలో నీరు లేక వెలవెల బోవడంతో రైతుల్లోను ఆందోళన నెలకొంది. భూగర్భ జలాలు అడు గంటిపోతే సాగు పంటలకు సాగునీరును అందించే బోరు బావులలో నీటి మట్టం తగ్గుతుందని ఈ క్రమంలో పంటలకు ఇబ్బందులు తలెత్తె అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతం సమీపంలో ఉన్నటువంటి గ్రామాలకు, తండాలకు భవిష్యత్తులో తాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయన్న గుబులు స్థానికుల్లో నెలకొంది. దీంతో మిషన్ భగీరథ వాటర్ గ్రేడ్ ద్వారా అటవీ ప్రాంతాలకు సరఫరా అవుతున్నప్పటికీ అప్పుడప్పుడు మిషన్ భగీరథ నీరును సరఫరా చేసే పైప్‌లైన్లు మరమ్మతులకు దారి తీయడంతో వాటికి సంబంధిత అధికారులకు మరమ్మతుల పనులను వెంటనే చేపట్టకపోవడం వల్ల తాగునీటి ఎద్దడి ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తండాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తండాలలో ప్రజల అసరం కోసం చేతి పంపులను వేసి వాటి ద్వారా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడంతో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి గ్రామానికి తాగు నీరును అందించాలనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ప్రతీ గ్రామానికి పైప్‌లైన్‌లను వేసి తాగునీరును సరఫరా చేయడంతో చేతి పంపులు కనుమరుగైపోయాయి. దీంతో అప్పుడప్పుడు మిషన్ భగీరథ పైప్ లైన్‌లకు లీకేజీలు కావడంతో తండాలకు తాగునీటి ఎద్దడి తప్పడం లేదు. ఇదిలా ఉండగా ఈ నెలలో గ్రామాల్లో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తాగునీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాలను గుర్తించి పూర్తి నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నారు. ఈ క్రమంలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తితే ముందస్తు చర్యలు సిద్ధం చేసే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు.

తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి..

● పొశెట్టి, తండా వాసి



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గడంతో బోరుబావుల నుండి నీరు ఎక్కువగా రావడం లేదు. దీంతో తాగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చేయాలి. మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా కావడానికి ఎలాంటి సమస్య ఎదురు కాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం..

● లక్ష్మీకాంతారావు, ఎంపీడీవో



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఇబ్బందులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తాం. తాగునీటి సమస్య తలెత్తితే గ్రామ పంచాయతీ మోటార్ల సహాయంతో తాగునీటిని అందిస్తాం. అవసరమైతే ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చూసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాం.

గురుకుల పాఠశాలకు కజ్జర్ల విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులు అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

తలమడుగు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదల చేసిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రాథమిక పాఠశాల కజ్జర్ల నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయు లు జ్యోతి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

నీళ్లు లేక అడుగంటిన లక్ష్మంపూర్ చెరువు

● నీళ్లు, నిధులు రాళ్లపాలు ● అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం



నీళ్లు లేక ఎడారిగా మారిన లక్ష్మంపూర్ చెరువు

తలమడుగు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఎకరానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చెరువులను నిర్మిస్తున్నప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారిపోతుంది. అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కుచలాపూర్ గ్రామ పంచాయతీ సమీపంలో లక్ష్మంపురం గ్రామానికి ఆనుకొని గతంలో నిర్మించిన చెరువు కట్ట నిర్మాణం నీళ్ల లేక పూర్తిగా ఎండిపోయింది. లక్ష్మంపురం గ్రామంలో పదేళ్ల క్రితం రెండు కోట్ల వ్యయంతో 1500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువు నిర్మించినప్పటికీ ఇప్పటి వరకు చెరువులో నీరు నిల్వ లేకపోవడంతో ఎకరం భూమి కూడా తడవలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో వర్షా కాలం నీరు కూడా నిలువ లేదన్నారు. కేవలం కాంట్రాక్టర్ల లబ్ధికోసమే చెరువు కట్ట నిర్మాణం చేపట్టారన్నారు. లక్ష్మంపూర్ గ్రామ సమీపంలో చెరువు నిర్మాణం చేపట్టినప్పటికీ ఆదివాసి గిరిజనులకు ఇలాంటి ప్రయోజనం చేకూర్చలేదని ఆదివాసులు పేర్కొన్నారు. చెరువుకు, కాలువలు నిర్మించినప్పటికీ గత 15రోజులుగా చుక్కనీరు రాక పోవడంతో మట్టి చెత్త చెదఆరంతో పూర్తిగా మూసి పోయాయి. అంతేకాకుండా కొన్నేళ్ల నుంచి సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు, చెరువు కట్టను పట్టించు కోలేదన్నారు. చెరువుకు మరమ్మతులు చేపట్టి రైతుల స్థాయిని అందించేందుకు కృషి చేయాలని పలుమాలు రైతులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కోరినప్పటికీ ఎవరు కూడా స్పందించ లేదన్నారు. చెరువులో నీరు లేకపోవడంతో కొంతమంది శిఖం భూమిని కబ్జా చేసి పంటలు సాగు చేసుకుంటున్నారు. చెరువుల చుక్కనీరు లేక పోవడంతో చెరువు కట్ట సమీపంలో బోరు బావులు, బావులు తవ్వినప్పటికీ నీరు రావడం లేదని రైతులు వాపోతున్నారు. చెరువు నిర్మాణం వల్ల వారికి ఇలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్ష్మంపూర్ చెరువుకు మరమ్మతులు చేపడితే రైతులకు సాగునీరు, తాగునీరు ఉపయోగపడుతుందని రైతులు, ఆదివాసి గిరిజనులు కోరుతున్నారు.



నీళ్లు లేక అధ్వానంగా మారిన లక్ష్మంపూర్ చెరువు పార్లు ముత్తడి

వసతి గృహ విద్యార్థులకు

మెరుగైన విద్యనందించండి

● ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



పాఠాలు బోధిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పాటగూడ గ్రామ సమీపంలో ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని అన్నారు. దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతీరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

ముథోల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకానికి అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ముథోల్ ఎంపీడీవో శివకుమార్ కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, మైనారిటీవర్గాలకు చెందిన నిరుద్యోగ యువత, ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆసక్తిగలవారు 14వరకు మీసేవలో దరఖాస్తు చేసుకొని ఆ పత్రాలను మండల అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.



వీసీలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలి

• వీసీలో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి సీఎస్ శాంతి కుమారితో కలిసి జిల్లాల కలెక్టర్లతో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా పంపిణీ చేసిన సన్న బియ్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ నిరుపేద ప్రజలకు అందాలని సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించిన అదనపు లారీలను సమకూర్చుకోవాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని వారితో కలిసి స్వీకరించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన సన్న బియ్యానికి సంబంధించిన వివరాలను మంత్రికి, సీఎస్‌కు కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. సన్నబియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుంచి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. ప్రతీనెల సన్నబియ్యాన్ని సమయానికి ప్రజలకు పంపిణీచేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎం సుధాకర్ పాల్గొన్నారు.

- రుణమాఫీ లబ్ధిదారుల ఫొటోలతో ఫ్లెక్సీలు
- జిల్లాలో లబ్ధిపొందిన రైతులు 71,565 మంది
- రైతు భరోసాకూ వర్తింపు
- ఇక బహిరంగంగా లబ్ధిదారుల వివరాలు
- ప్రధాన కూడళ్లు, రచ్చబండల వద్ద ప్రదర్శన
- అవకతవకలు, విపక్షాల ఆరోపణలకు చెక్



ఊరూరా.. దండోరా!



'పంచాయతీ'ల్లో ఫ్లెక్సీలతో ప్రచారం

నిర్మల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించేందుకు ఊరూరా దండోరా పేరిట ఇక ప్రచార పర్వాన్ని చేపట్టబోతోంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు వ్యయం చేసి పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తుండడంతో దీన్ని తిప్పి కొట్టేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టబోతోంది. ఒక గ్రామంలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలను పొందుతున్న వారందరి వివరాలను ఆ గ్రామస్తులందరికీ తెలిపేందు కోసం అక్కడి గ్రామ పంచాయతీలను, ప్రధాన కూడళ్లను, రచ్చబండలను వేదికగా చేసుకోబోతున్నారు. ఇందులో భాగంగానే మొదట ఇటీవల ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టిన రైతు రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను గ్రామ పంచాయతీలలో, ప్రధాన కూడళ్లు, రచ్చబండల వద్ద ప్రదర్శించేందుకు నిర్ణయించింది. దీనికోసం గాను గ్రామ పంచాయతీల వద్దనే కాకుండా గ్రామ ప్రధాన కూడళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారులకు సంబంధించిన పేర్లను వారి ఫొటోలను ఫ్లెక్సీ బ్యానర్ల ద్వారా ప్రదర్శించబోతున్నారు. ఒక్కో ఫ్లెక్సీలో 35 నుంచి 40 మంది రైతుల పేర్లను ప్రచురించనున్నారు. ఈ ఫ్లెక్సీ తయారీతో పాటు దీనిని ఏర్పాటు చేసేందుకు అసరమయ్యే వ్యయాన్ని ప్రభుత్వమే భరించనుంది. ఒక్కో ఫ్లెక్సీకి దాదాపు 350 రూపాయల వరకు వ్యయం చేయబోతున్నారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను ఫ్లెక్సీ బ్యానర్ల ద్వారా వెల్లడించిన అనంతరం మిగతా సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు కూడా దశల వారీగా గ్రామ పంచాయతీలలోనూ, ప్రధాన కూడళ్లలోనూ ఇలాగే ఫ్లెక్సీ బ్యానర్ల ద్వారా ప్రదర్శించనున్నారు.

బహిరంగంగా లబ్ధిదారుల వివరాలు

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై పూర్తి పారదర్శకత కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నారు. లబ్ధిదారుల వివరాలన్నీ గ్రామస్థులందరికీ తెలిస్తేనే ఎక్కడ కూడా విమర్శలు తలెత్తవన్న భావనతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే కొంతమంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతూ కూడా గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేయడం, విమర్శలు చేయడం ఇక కుదరదని చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పొందుతూనే మళ్లీ తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయంగా లబ్ధిపొందేందుకు చేసే ప్రయత్నాలకు ఇక అడ్డుకట్ట పడనుందంటున్నారు.

జిల్లాలో ఫ్లెక్సీల ఏర్పాటుకు చర్యలు

నిర్మల్ జిల్లాలో 2వేల ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేయబోతున్నారు. ఆకర్షణీయంగా రూపొందించిన ఫ్లెక్సీ బ్యానర్‌లను బహిరంగంగా ప్రదర్శించి లబ్ధిదారుల వివరాలను వెల్లడించనున్నారు. ఒక్కో ఫ్లెక్సీ బ్యానర్‌లో దాదాపు 40మంది రైతుల వివరాలను ప్రచురించనున్నారు. ఈ ఫ్లెక్సీ బ్యానర్‌లను తయారు చేయడమే కాకుండా ప్రదర్శించేందు కోసం జిల్లా యంత్రాంగం టెండర్లను సైతం ఆహ్వానిస్తోంది. ఈ నెల 29 లోగా ఫ్లెక్సీ బ్యానర్ల తయారీదారులు టెండర్లు దాఖలు చేయాలని అధికారులు కోరుతున్నారు. టెండర్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం ఇక ఫ్లెక్సీ బ్యానర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టబోతున్నారు.



పెంబిలోని నాగపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

71,565 మంది రుణమాఫీ లబ్ధిదారులు

నిర్మల్ జిల్లాలో మొత్తం 71,565 మంది రైతులు రుణమాఫీ లబ్ధిని పొందారు. నాలుగు దశలుగా వీరందరికీ ప్రభుత్వం రుణమాఫీని వర్తింపజేసింది. దాదాపు 658.61 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో నుంచి లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న రైతులు 29,432 మంది, లక్షన్నర లోపు రుణాలు పొందిన రైతులు 18,729 మంది రైతులు, రూ.2లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులు 16,581 మంది, అలాగే ఫ్యామిలీ గ్రూపింగ్ రుణాలు తీసుకున్నవారు 6,823 రైతులున్నారు.

టెండర్ ప్రక్రియను పూర్తి చేశాం

• అంజి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, నిర్మల్



రుణమాఫీ లబ్ధిదారుల ఫొటో ఫ్లెక్సీకి సంబంధించిన టెండర్ ప్రక్రియను జిల్లా పరిచేస్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి చేశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంకా బడ్జెట్ రాలేదు. నిధులు విడుదల కాగానే గ్రామ పంచాయతీల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం కడెం, దస్తురాబాద్, పెంబి, ఖానాపూర్ మండలాల్లో ఒక్కో గ్రామ పంచాయతీని ఎంపిక చేసి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాం.



ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలిస్తున్న సీఈవో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టండి

• జడ్పీ సీఈవో గోవింద్

ముథోల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని జడ్పీ సీఈవో గోవింద్ పేర్కొన్నారు. మండలంలోని వెంటాపూర్ గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడారు. మొత్తం 62 ఇళ్లు మంజూరు కాగా, ఏడుగురు మంది లబ్ధిదారులు బేస్మిట్ లెవల్ వరకు పనులు చేపట్టగా మిగతావారు రెండు, మూడు రోజుల్లో పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈసందర్భంగా పలు సలహా, సూచనలు ఇచ్చారు. ఈయనవెంట ఎంపీడీవో శివ కుమార్, డీఈఈ దయానంద్, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ, తదితరులు ఉన్నారు.


వాహనాలను తనిఖీ చేసిన ఎంవీఐ

• అనుమతి పత్రాలు లేని నాలుగు వాహనాల సీజ్

నర్సాపూర్(జి), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేశారు. వాటిలో సుద్ధవాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి తహసీల్దార్ కార్యాలయానికి పంపామని అన్నారు. వాహనదారులు అనుమతి పత్రాలను తప్పకుండా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్రను జయప్రదం చేయాలి

భైంసా, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): భైంసాలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని నిర్వహించే శోభాయాత్రను హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందూవాహిని తెలంగాణ ప్రాంతప్రముఖ్ చింతపండు మహేష్ విజ్ఞప్తిచేశారు. శుక్రవారం స్థానిక నర్సింహ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణ పోలీసులు శోభాయాత్రకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో హైకోర్టు ద్వారా అనుమతి పొందినట్లుగా వివరించారు. రామ రాజ్యంలో హిందూ పర్వదిన వేడుకల నిర్వహణకు ఇందులో శ్రీరామ నవమి వేడుకల నిర్వాహణకు కోర్టు ద్వారా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొనడం ఆలోచించాల్సిన విషయమన్నారు. హిందూవాహిని ఆధ్వర్యంలో భైంసా పట్టణంలో నిర్వహించే శోభాయాత్ర పురాణాబజార్ ప్రాంతంలోని గోశాల నుంచి ప్రారంభమై శివారు ప్రాంతంలోని రామ్‌లీలా మైదానం వరకు కొనసాగనుందన్నారు. పోలీసు అధికారులు సౌండ్‌సిస్టమ్ ఏర్పాటుపై ఆంక్షలు విధించడం, అడ్డుకునే చర్యలు చేయొద్దని కోరారు. శ్రీరామనవమి వేడుకలను హిందు బంధువులందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని శోభాయాత్ర విజయవంతానికి బాధ్యతాయుత భాగస్వామ్యాన్ని అందించాలని కోరారు. ఇందులో హిందూవాహిని భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు అకుల రంజిత్, ప్రతినిధి పృథ్వీరాజ్, మీడియా కన్వీనర్ శ్రీకాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హిందూవాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

• ఏఎస్పీ రాజేష్ మీనా
• కాల్వ తండాలో కార్డన్ సెర్చ్

దిలావర్‌పూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మైనర్లకు వాహనాలు నడపనివ్వొద్దని, కాదని ఇచ్చి ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటే తల్లిదండ్రులదే బాధ్యతని నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా అన్నారు. శుక్రవారం కాల్వ తండాలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు వెంటపెట్టుకోవాలని అన్నారు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడుపవద్దన్నారు.



సీజ్ చేసిన వాహనాలతో పోలీసులు

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామంలో సరైన పత్రాలు లేని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన 88 ద్విచక్ర వాహనాలను, నాలుగు నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేసి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సీఐ, దిలావర్‌పూర్, నిర్మల్ రూరల్, సారంగా పూర్, నర్సాపూర్ (జి) ఎస్సైలు, సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నాప్‌కు గురైన వ్యక్తిని 3గంటల్లో కాపాడిన పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రాజేష్ మీనా

నిర్మల్‌కల్చరల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణం సాగర్ కాలనీకి చెందిన కొంపల్లి రవీందర్ కిడ్నాప్‌కు గురికాగా గురువారం నిర్మల్ పోలీసులు అతడిని మూడు గంటల్లో కాపాడారు. ఏఎస్పీ రాజేష్ మీనా వివరాలు వెల్లడించారు. రవీందర్ అనే వ్యక్తి వీసా ఇప్పించేందుకు రూ. 40వేలు తీసుకున్నాడని నిజామాబాద్‌కు చెందిన ఐదుగురు వ్యక్తులు ఒక కారులో వచ్చారని తెలిపారు. రవీందర్ ఆటోలో వెళ్తుండగా గురువారం రాత్రి 6:30 గంటలకు నిర్మల్ హెడ్‌పోస్ట్ ఆఫీస్ వద్ద కారుతో వెంబడించారు. బలవంతంగా రవీందర్‌ను కారులో ఎక్కించుకొని పడకల్ తండాకు తీసుకెళ్లారని వివరించారు. కారులో వెళ్తుండగా రవీందర్‌ను పిడికిలితో ముఖంపై కొట్టి గాయపరిచారని అన్నారు. రాత్రి 9:30 గంటలకు రవీందర్ తమ్ముడు, తల్లి పోలీస్‌స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్పీ ఆదేశంతో కిడ్నాప్ అయిన రవీందర్ కోసం టీమ్ ఏర్పాటు చేసి మూడు గంటల్లో రవీందర్‌ను కాపాడి తల్లికి అప్పగించినట్టు వెల్లడించారు. కిడ్నాపర్లు బి. మహేష్, భూక్యా చిన్న, పిప్పర శ్రావణ్, జక్కుల ఆంజనేయులును అరెస్ట్ చేసినట్టు తెలిపారు. సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంజులాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పనుల దృష్ట్యా శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంజులాపూర్, విజయనగర్ కాలనీరోడ్ నెంబర్4 ఏరియాలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై టీ సాట్‌లో అవగాహన

సోన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పదో తరగతి పరీక్షలు ముగించుకున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కెరీర్ గైడెన్స్‌పై టీసాట్ ఛానల్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోన్ మండలం పాక్‌పట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐఎఫ్‌పీ మాధ్యమం ద్వారా వీక్షించారు. పదవ తరగతి తర్వాత చేయాల్సిన కోర్సుల గురించి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, అధికారులు, విషయ నిపుణులు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలి

• జిల్లా వైద్యాధికారి రాజేందర్

సారంగాపూర్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి కే.రాజేందర్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోగల ఆలూర్‌లో ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించి కుష్ఠు లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఎండాకాలం దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా ఉండడానికి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బందితో పేర్కొన్నారు. అసంక్రమిత వ్యాధులను గుర్తించడానికి క్రమం తప్పకుండా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలను ముందుగానే గుర్తించి ప్రజలకు అగాహన కల్పించాలని తెలిపారు. గ్రామస్థాయిలోనే బీపీ, షుగర్ వంటి అసంక్రమిత వ్యాధులకు మందులు అందుబాటులో ఉంటున్నాయని అవసరమైన వ్యాధిగ్రస్తులకు ఎప్పటికప్పుడు మందులు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు రిజిస్టర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట జిల్లా మాస్ మీడియా అధికారి బారె రవీందర్, మహిళా ఆరోగ్య సహాయకురాలు నుస్రత్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



వైద్య సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిది

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దస్తురాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ భారతీయుడిపై ఉందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. మండలంలోని గొడిసిర్యాల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన బతుకుల్లో వెలుగును నింపిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రచించి కోట్ల మంది తలరాతలు మార్చారని అన్నారు. బీజేపీ పాలనలో భారతదేశ రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. అంబేద్కర్ దేశానికి దిక్సూచి అని పేర్కొన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంగం మండల అధ్యక్షుడు శైలేందర్, తాళ్ల రమేష్, అడ్వకేట్ రాజలింగు, రంజిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు గుండా నరేష్, నాయకులు రమేష్ రావు, కిషన్, మహేందర్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన శంకర్‌గౌడ్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

• బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, ఇన్‌చార్జి మల్లారెడ్డి

నిర్మల్‌కల్చరల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా రితేష్ రాథోడ్, ఇన్‌చార్జి మల్లారెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాసంలో కార్యశాల నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ఈనెల 6నుంచి 12వరకు వారం రోజులపాటు ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 6న అన్ని బూత్‌లలో పార్టీ జెండా ఆవిష్కరించాలని సూచించారు. 8, 9న క్రియాశీల కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహించాల ని తెలిపారు. 10, 11, 12న చలో బస్తీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. వక్ఫ్‌బోర్డు సవరణ, ఒకేదేశం- ఒకేఎన్నిక తదితరఅంశాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా నాయకులు వి.సత్యనారాయణ గౌడ్, రావుల రాంనాథ్, ఆకుల శ్రీనివాస్, అర్జున్, సుమన్, అమరవేణి రవీందర్‌గౌడ్‌తోపాటు ఆయామండల కన్వీనర్లు, అధ్యక్షులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న రితేష్ రాథోడ్